LVPEI
So that all may see
ఎల్ వి ప్రసాద్ నేత్ర వైద్య విజ్ఞాన సంస్థ

# అనుభవం...

ఆగష్టు 2016

## మెరుగైన, సరసమైన చికిత్సకోసం ఒమాన్ నుంచి...



పేలుడు పదార్థాలు ఉపయోగించే ఒక నిర్మాణ ప్రదేశంలో జరిగిన ప్రమాదంలో ఒమాన్‌కు చెందిన 22 ఏళ్ళ పేద రైతు మొహమ్మద్ అలీ రెండు కళ్ళల్లో కాలిన గాయాలయ్యాయి. ఎడమకంటి చూపు పూర్తిగా పోయింది. తీవ్రమైన గాయాల మంటనుంచి ఉపశమనానికి అతను తేనె పూసుకున్నాడు. కానీ, అతని కుడికంటి చూపు కూడా క్రమంగా తగ్గుతూ వచ్చింది. తెలిసినవారు కొందరు అతనికి మెరుగైన మరియు సరసమైన చికిత్స కొరకు ఎల్‌విపిఇఐకి వెళ్ళమని సలహా ఇచ్చారు. హైదరాబాద్‌లో అతని దగ్గర బంధువు ఉన్నాడు కూడా.

అతని ఎడమకన్ను చికిత్స చేయలేని స్థితిలో ఉన్నది. కానీ కుడికంటికి కొంత ఆశ ఉన్నది. ఎల్‌విపిఇఐకి అలీ వచ్చిన పన్నెండు రోజుల తరువాత 2016 జూలై 1వ తేదీన అతనికి అహ్మద్ గ్లకోమా వాల్వుతో బోస్టన్ కెరాటోప్రోస్థెసిస్ శస్త్రచికిత్స చేశారు. ఫలితంగా అతనికి ప్రస్తుతం తన పనులు చేసుకోగలమేరకు చూపు వచ్చింది. తిరిగివెళ్ళి పొలం పనులు తిరిగి మొదలు పెట్టాలనే ఆలోచనలో ఉన్నాడతను. ముఖాకృతిని మెరుగుపరచడానికి అతని ఎడమకంటికి ఒక కృత్రిమ కన్నును తయారుచేసారు. “డా భూపేష్ బగ్గా, డా శిరీషా సెంథిల్, నర్సులు మేము సౌకర్యంగా ఉండటానికి ఎంతో సహకరించారు. భాషా సమస్య ఉన్నప్పటికీ, డాక్టర్లు ఎంతో ఓర్పుగా చికిత్స, శస్త్ర చికిత్స అనంతర సంరక్షణ గురించి వివరించారు” అన్నారు అతని బంధువు సలెహ్ హమీద్.

## రోగి నమ్మకంపై గెలుపు



మాసూం అహ్మద్ తల్లిదండ్రులు అతని ఎడమకన్ను రెండో కన్ను కంటే చిన్నదిగా ఉన్నదని గమనించినప్పుడు అతనికి 3 ఏళ్ళు. ఉత్తరప్రదేశ్ బస్తీలోని స్థానిక డాక్టరు అతనిని ఢిల్లీలోని నిపుణులకు చూపించమని సలహా ఇచ్చారు. అది రెటినల్ డిటాచ్మెంట్ (ఆర్‌డి). దురదృష్టవశాత్తూ శస్త్రచికిత్స విజయవంతం కాకపోవడంవలన మాసూం ఎడమకంటి చూపు పోయింది. చివరికి కుడికంటిలో చూపు తగ్గినట్లనిపించసాగింది. క్రమేణా చూపు పోయింది.

2012 సెప్టెంబర్‌లో వారు ఎల్‌విపిఇఐ వచ్చినప్పుడు ఆర్‌డి కొరకు విట్రెక్టోమీ శస్త్రచికిత్స చేయాలని చెప్పారు. “మా గత అనుభవంతో, నేను చాలా సంకోచించాను. కానీ రుక్సానాగారు, అరుంధతిగారు (రోగి సంరక్షణా సలహాదారులు) నా భయాలను తొలగించారు. డా రాజా నారాయణన్‌ను కలిసిన తరువాత నా బాబు సురక్షితమైన చేతులలో ఉన్నాడని నాకు నమ్మకం కలిగింది” అని గుర్తు తెచ్చుకున్నారు అతని తండ్రి ముషీర్ అహ్మద్. కుడికంటి శస్త్ర చికిత్స విజయవంతమైనది. అతని దృష్టి 50% పునరుద్ధరించబడింది.

మాసూంకు ఇప్పుడు 13 ఏళ్ళు. ఎల్‌విపిఇఐ దృష్టి పునరావాస కేంద్రాలు సూచించిన మాగ్నిఫయర్ మరియు టెలిస్కోపు వంటి సహాయక పరికరాల సహాయంతో 9వ తరగతి చదువుతున్నాడు. చదువులో రాణిస్తున్న అతను భవిష్యత్తులో ఒక ప్రొఫెసర్ కావాలని ఆకాంక్షిస్తున్నాడు.

### ఆ సమయం, ఈ రోజు, అప్పుడు

కేవలం పేపరు మాధ్యమం మీద ఆధారపడిన గత కాలంలో లేఔట్, లెటర్ హెడ్, పేపరు నాణ్యత, విషయ సంగ్రహంపట్ల మేము చాలా ఖచ్చితంగా ఉండేవాళ్ళం. ఎవరినీ ఎప్పుడూ “సర్/మేడం” అని సంబోధించకుండా, వ్యక్తుల పేరు మరియు ఇంటిపేర్ల సదుపయోగం పట్ల జాగ్రత్త వహించేవాళ్ళం. మా ఉత్తరాలను “భవదీయులు” అని ముగించాలనే కాక, వాటిని పంపేటప్పుడు ఒక నియమిత పద్ధతిలో మడవాలనే నియమం కూడా ఉండేది. ఉద్యోగుల పునశ్చరణలో ఇదంతా ఒక ముఖ్య భాగం.

– విజయా ఎల్ రామం